RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 230 పేజీలు : 6 వెల: రూ : 2 గురువారం,18 - జనవరి 2024

## అయోధ్య రామాలయ విగ్రహ ప్రతిష్ఠపై

# అలహాబాద్ హైకోర్టులో సంచలన పిటిషన్



అయోధ్య రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిలిపివేయాలంటూ అలహాబాద్ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఉత్త-రప్రదేశ్‌లోని ఘజియాబాద్‌కు చెందిన భోలా దాస్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి సంబంధించి శంకరాచార్య లేవనెత్తిన అభ్యంతరాలను పేర్కొంటూ పిటిషన్‌లో ప్రస్తావించారు. కార్యక్రమం సనాతన సంప్రదాయానికి విరుద్ధమని పేర్కొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆలయ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తుందని దుయ్యబట్టారు. ఈ పిటిషన్‌పై వెంటనే విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 22న అయోధ్యలో విగ్రహ ప్రతిష్ఠాపన జరుగనున్న విషయాన్ని కోర్టు ఎదుట పిటిషన్‌లో ప్రస్తావించారు. ప్రధాని నరేంద్ర మోదీ విగ్రహ ప్రతిష్ఠాపన చేయనున్నారని.. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సైతం పాల్గొంటున్న విషయాన్ని పిటిషనర్ తెలిపారు. కార్యక్రమం ఎందుకు నిర్వహించకూడదో పిటిషన్‌లో ప్రస్తావించారు. ప్రాణ ప్రతిష్ఠపై శంకరాచార్యులు అభ్యంతరం తెలిపారని, అలాగే ఆలయం ఇంకా నిర్మాణ దశలోనే ఉందని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న ఆలయంలో ఎలాంటి దేవతా విగ్రహాన్ని ప్రతిష్ఠించకూడదన్నారు. అలాగే ప్రస్తుతం పుష్యమాసం నడుస్తుందని.. ఈ మాసంలో ఎలాంటి మతపరమైన కార్యక్రమాలు జరుగవని పేర్కొన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనం కోసం భారతీయ జనతా పార్టీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆయన పిటిషన్‌లో ఆరోపించారు. పిటిషనర్ న్యాయవాది అనిల్ కుమార్ బింద్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటున్న కార్యక్రమాన్ని నిలిపివేయాలని పిల్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. హైకోర్టులో త్వరగా పిటిషన్ విచారణకు స్వీకరించేలా చూస్తామన్నారు. మరోవైపు, జనవరి 22న భజన, కీర్తనలు నిర్వహించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన పిల్‌ను విచారించేందుకు అలహాబాద్ హైకోర్టు నిరాకరించింది. ఈ ఏడాది యూపీలోని అన్ని దేవాలయాల్లో భజన-కీర్తనలు నిర్వహించాలని, రామచరిత్ మానస్ పఠించాలని, అన్ని నగరాల్లో రథ, కలశ యాత్ర చేపట్టాలని ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.

# గవర్నర్ తమిళిసై కీలక నిర్ణయం



వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. నామినేటెడ్ కోటా ఎమ్మెల్సీల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు తీసుకోరాదని నిర్ణయించారు. హైకోర్టులో కేసు నడుస్తున్న నేపథ్యంలో ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. రిటిషన్ పిటిషన్లపై తీర్పు వరకు వేచి ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. గతంలో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా దాసోజు శ్రవణ్‌కుమార్, సత్యనారాయణ పేర్లను కేబినెట్ నామినేట్ చేస్తూ ఆమోదం కోసం గవర్నర్‌కు పంపింది. అయితే, ఇద్దరి పేర్లను గవర్నర్ ఆమోదం తెలుపలేదు. ఆ తర్వాత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు రాగా.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అయితే, తమ పేర్లను ఆమోదించకపోవడంతో దాసోజు శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. ఆర్టికల్ 171 ప్రకారం.. తమను ఎమ్మెల్సీలుగా ప్రభుత్వం నామినేట్ చేసిందని.. గవర్నర్‌కు తిరస్కరించే హక్కు లేదని వాదించారు. ఆయా పిటిషన్లపై ఇటీవల హైకోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా కేబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ అడ్డుకోలేంటూ శ్రవణ్, సత్యనారాయణ తరుపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఆర్టికల్ 361 ప్రకారం ఈ పిటిషన్‌కు అర్హత లేదని గవర్నర్ తరఫు కౌన్సిల్ కోర్టుకు తెలిపింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు పిటిషన్ మెంటేనబిలిటీపై విచారణ జరుపుతామని పేర్కొంటూ విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది.

# జనసేన అధినేత పవన్‌ను కలిసిన వైఎస్ షర్మిల.

## కుమారుడి పెళ్లికి ఆహ్వానం



హైదరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బుధవారం (జనవరి 17) జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. తన కుమారుడు రాజారెడ్డి వివాహానికి రావాలని కోరూత ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా పవన్ కాబోయే నూతన జంట వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవన్ పుష్పగుచ్ఛం ఇచ్చి షర్మిలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలు విషయాలపై పవన్, షర్మిల కాసేపు చర్చించుకున్నారు. కాగా త్వరలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తనయుడు రాజారెడ్డి వివాహం జరగనున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం షర్మిల కుమారుడి పెళ్లి పనుల్లో బిజీగా ఉన్నారు. జనవరి 18న హైదరాబాద్‌లోని గండిపేటలో ఉన్న గోల్కొండ రిసార్ట్స్‌లో జరగనున్న రాజారెడ్డి వివాహ నిశ్చితార్థం వేడుకకు భారీగా ఏర్పాటు చేస్తున్నారు. ఫిబ్రవరి 17వ తేదీన రాజారెడ్డి, అట్లూరి ప్రియల వివాహం జరగనుంది. ఈ క్రమంలో షర్మిల రాజకీయాలకు అతీతంగా పలువురు రాజకీయ నేతలను, వ్యాపారవేత్తలను కలిసి నిశ్చితార్థంతోపాటు పెళ్లి, రిసెప్షన్‌కి ఆహ్వానిస్తున్నారు. ఇప్పటికే అన్న వైఎస్ జగన్‌ను కలిసి వివాహానికి ఆహ్వానించింది. ఆయన రేపు జరగబోయే ఎంగేజ్‌మెంట్‌కు కూడా హాజరవుతున్నారని సమాచారం. ఈ వేడుకకు వైఎస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితోపాటు, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, గవర్నర్ తమిళిసై, మాజీ మంత్రి హరీశ్ రావు, నారా లోకేష్, చెన్నూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, వైఎస్సార్ మరణం తరువాత ఆ కుటుంబలో జరుగుతున్న తొలి శుభకార్యం కావటంతో సర్వాత్రా ఆసక్తి నెలకొంది.

# తెలంగాణ రైతులకు గుడ్ న్యూస్

వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు నిధులు విడుదల చేసేందుకు ప్ ా ్న ఎ ే ల న ం ప్రారంభించింది. ఈ మేరకు కీలక వివరాలను సేకరించడంతోపాటు.. ఒకేసారి నిధుల విడుదల కోసం కసరత్తులను ప్రారంభించింది. ఈ క్రమంలో రైవంత్ సర్కార్.. రైతు బంధు నగదు విడుదలపై కీలక అప్డేట్ వచ్చింది. ఈ నెలాఖరులోగా రాష్ట్ర రైతుల ఖాతాల్లోకి రైతుబంధు నగదు జవ-ంవుతుందని వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టంచేశారు. బుధవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన తుమ్మల నాగేశ్వరరావు.. రైతు బంధు నిధుల విడుదలపై మాట్లాడారు. నందమూరి తారక రామారావు స్ఫూర్తితో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఆంధ్రానగర్ లో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేసిన మంత్రి తుమ్మల.. నిజామాబాద్ జిల్లా వ్యవసాయానికి పెట్టింది పేరంటూ పేర్కొన్నారు. ఎన్టీఆర్ నేటికీ తన ఆదర్శ నాయకుడంటూ మంత్రి పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ఎన్టీఆర్ ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చారంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా.. రైతుబంధుతోపాటు.. రుణమాఫీపై కూడా తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. రెండు లక్షల రైతుల రుణమాఫీని దశలవారీగా రైతు ఖాతాల్లోకి జమ చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సరే, రైతు డిక్లరేషన్ ను అమలు చేసి తీరుతామని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇప్పటికే రెండెకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన 29 లక్షల మంది రైతులకు రైతు బంధు అందించామని, మిగతా రైతులకు కూడా రేపటి నుంచి వారి ఖాతాల్లో రైతు బంధు డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ నెలాఖరు లోపు రైతులందరి ఖాతాల్లో రైతు బంధు నిధులు పడతాయన్నారు.. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా పని చేస్తామని అన్నారు. రైతాంగ అవసరాలు, కష్టాలు తెలిసిన వ్యక్తిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు నెలకొని ఉన్నప్పటికీ రైతాంగ ప్రయోజనాల విషయంలో ఎంతమాత్రం రాజీ పడబోమని, ఎన్నికల సమయంలో రైతాంగ డిక్లరేషన్ లో పొందుపర్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మంత్రి భరోసా కల్పించారు. ఇప్పటికే రెండెకరాలలోపు వ్యవసాయ భూమి కలిగిన 29 లక్షల మంది రైతులకు రైతు బంధు అందించామని, మిగతా రైతులకు కూడా రేపటి నుంచి వారి ఖాతాల్లో రైతు బంధు డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ నెలాఖరు లోపు రైతులందరి ఖాతాల్లో రైతు బంధు నిధులు పడతాయని స్పష్టం చేశారు. రైతులకు రుణమాఫీని అమలు చేసే విషయంలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో పట్టుదలతో కృషి చేస్తున్నారని అన్నారు. యాసంగి సీజన్‌లో రైతుబంధు వేయడానికి రూ. 7,625 కోట్ల నిధులు అవసరం కాగా.. ఇప్పటివరకు ఎకరం లోపు పొలం ఉన్న 21 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రూ. 1,050 కోట్లు జమ చేసింది. మిగతా రైతులకు మనీ రావాల్సి ఉంది. మిగతా నిధుల కోసం కేంద్రాన్ని రూ. 13,500 కోట్ల రుణం తీసుకునేందుకు అనుమతి కోరగా.. కేంద్రం రూ. 9 వేల కోట్ల రుణం తీసుకోవడానికి అనుమతి ఇచ్చింది. వాటిలో 2 వేల కోట్లు ఈనెల వచ్చే అవకాశం ఉందని తెలిసింది. ఈ రుణం నుంచి కొంత రైతుబంధు పథకం కింద రైతులకు జమ చేసే అవకాశాలు ఉన్నాయి.



# చిలుకా నగర్ డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి







- కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

చిలుకా నగర్, జనవరి 17 (వాస్తవ తెలంగాణ న్యూస్ ):చిలుకా నగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఎల్బీనగర్ ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ పంకజ ను కలిసి వినతి పత్రం అందజేశా-రు.కార్పొరేటర్ గీతా ప్రవీణ్ జోనల్ కమిషనర్ పంకజ తో మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్, ఎలక్షన్ నిర్వహణ కారణంగా సివరేజ్ పైప్ లైన్ లు పూర్తి చేసుకున్న, అదేవిధంగా ఓ ఆర్ ఆర్ ఫేస్ టు ద్వారా మంచినీటి పైప్ లైన్ పనులు పూర్తయిన ఇంద్ర నగర్ , చిల్కానగర్ మజీద్ విది , కుమ్మరి కుంట, న్యూ రామ్ నగర్ లలో సీసీ రోడ్డు కొరకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది.బీరప్ప గడ్డ లైబ్రరీ వెనకాల ప్రాంతంలో ఉన్న బ్యాలెన్స్ కమ్యూనిటీ హాల్ కొరకు నిధులు కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ పంకజను కార్పొరేటర్ బన్నాల ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, సకినాల ప్రసాద్ నేత తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి రెండవ జన్మదినోత్సవం జరుపుకున్న నేర్ధం ధన్వీర్ గౌడ్





ఉప్పల్, జనవరి 17 ( వాస్తవ తెలంగాణ ): గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా బుధవారం చిన్నారి నేర్ధం ధన్వీర్ గౌడ్ తన రెండవ పుట్టినరోజు సందర్భంగా ఉప్పల్ లోని నేర్ధం నిలయం ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పుట్టినరోజు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నేర్ధం బాలయ్య, భాగ్యలక్ష్మి సేవా సంస్థ చైర్మన్, బి ఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

# మ్యాచ్ నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

-ప్రేక్షకులకు అసౌకర్యం కలగకుండా చర్యలు: కమీషనర్ సుధీర్ బాబు

ఉప్పల్, జనవరి 17 ( వాస్తవ తెలంగాణ ): జనవరి 25 నుండి 29 వ తేదీల మధ్య ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఐదు రోజుల పాటు జరగనున్న టెస్ట్ క్రికెట్ మ్యాచ్



నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్



ప్రతినిధులతో బుధవారం ఉప్పల్ స్టేడియంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ ఉప్పల్ స్టేడియంలో జరిగే క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణ ఎంతో ప్రతిష్టాత్మకమైనదని, రాచకొండ కమిషనరేట్ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప అవకాశం అని, తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న టెస్ట్ క్రికెట్ మ్యాచ్ నిర్వహణలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టికెట్ల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని ,




హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. కూల్ డ్రింక్స్, ఇతర ఆహార పదార్థాల ధరలు నిబంధనల మేరకు ఉండేలా చర్యలు తీసుకోవాలని హెచ్ సి ఏ అధికారులను ఆదేశించారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులకు, ఇతరులకు ఇచ్చే పాసుల జారీలో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించాలని అధికారులను ఆదేశించారు. నకిలీ టికెట్లు అమ్మేవారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, టికెట్ల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఎటువంటి పుకార్లనూ నమ్మవద్దని తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు, వైస్ ప్రెసిడెంట్ దల్జిత్ సింగ్, హెచ్ సి ఏ సెక్రెటరీ దేవరాజు డిసిపి మల్కాజ్ గిరి పద్మజ , అడ్మిన్ డీసీపీ ఇందిర, ఎస్బి డీసీపీ కరుణాకర్, ట్రాఫిక్ డీసీపీ మల్కాజిగిరి అదనపు డీసీపీ వెంకట రమణ, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో ముగిసిన సంక్రాంతి సంబరాలు





-అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

ఉప్పల్, జనవరి 17 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ మినీ శిల్పారామం లో సంక్రాంతి సంబరాలు ముగిసాయి. బుధవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కామాక్షి కళా క్షేత్రం గురువర్యులు కుమారి శివాని ప్రియా భాగవతుల శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, మండూక శబ్దం, మూషిక వాహన, మహా గణపతిమ్, తాండవ నృత్యకారి, శారదే కరుణానిధి, చంద్రచూడా,నమశ్శివాయతే మొదలైన అంశాలను తాన్విత సాయి, శ్రీ నిత్య, చైత్ర, ధృతి, నైనా, గగనసిరి, ప్రవస్తి, శ్రీ విద్య, సహస్ర, అక్షర మొదలైన కళాకారులూ నర్తించి మెప్పించారు.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన శాలివాహన కుమ్మరి సంఘం ప్రతినిధులు





కాప్రా, జనవరి 17 ( వాస్తవ తెలంగాణ ): చర్లపల్లి డివిజన్ శాలివాహన కుమ్మరి సంఘం ప్రతినిధులు బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలను వివరించారు. 2018 లో శాలివాహన కుమ్మరి సంఘానికి స్థలం అలర్ట్మెంట్ అయింది. ఈ సంఘానికి సంబందించి డెవలప్ మెంట్ చేయించాలని ఎమ్మెల్యే ని కలిసి సమస్యలను వివరించటం జరిగింది ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంఘానికి సంబందించి అభివృద్ధి కార్యక్రమాలను తప్పకుండ నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కుమ్మరి సంఘం అధ్యక్షులు కె బాలరాజు ,సెక్రటరి డి. నాధం ,కె రాజు ,నరేష్ ,రవి ,మహేష్ గౌడ్ ,ప్రభాకర్ రెడ్డి ,బొడిగా రాజు గౌడ్ ,తదితరులు పాల్గోన్నారు

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉప్పల్, జనవరి 17 ( వాస్తవ తెలంగాణ ): శాఖపరమైన విద్యుత్ మ-రమ్మత్తులు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని 11కే.వి. సి డి ఎఫ్ డి ఫీడర్ పరిధిలో నెల 18వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ఎం నిఖిల్ ఒక ప్రకటనలో తెలిపారు. చిలుక నగర్, ఘట్కేసర్, బోడుప్పల్, బ్యాంక్ కాలనీ, ఆదర్శనగర్ తదితర ప్రాంతాల ఫీడర్ పరిధిలో 10 గంటల నుండి 12 గంటల విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. 11కే.వి. రవీంద్ర నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వివరించారు. లీడర్ పరిధిలోని పోలీస్ క్వార్టర్స్ డి ఎం హెచ్ ఓ జి హెచ్ ఎం సి లైన్ సిడిఎఫ్టి గణేష్ నగర్ శివనిల్స్ కాలనీ సాయిరాం నగర్ శ్రీనివాస్ అపూర్వ హైట్స్ ఓల్డ్ భరత్ నగర్ న్యూ భారత్ నగర్ కావేరి నగర్ ధర్మపురి కాలనీ ఉప్పల్ ఎస్కే హెచ్ హాస్పిటల్ కుమ్మరి బస్తి ప్రశాంత్ నగర్ వెంకటేశ్వర నగర్ ఆనంద్ నగర్ అన్నపూర్ణ కాలనీ సాయిరాం నగర్ సిరిగిరి కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ నిఖిల్ విజ్ఞప్తి చేశారు. అలాగే ఉప్పల్ సబ్ స్టేషన్ 33/11కె.వి. పరిధిలోని 11 కెవి ఉప్పల్ నవభారత్ ఆర్టిఏ ఫీడర్ల పరిధిలో శాఖపరమైన మరమ్మతులు చెట్ల కొమ్మల తొలిగింపు కారణంగా గురువారం ఉదయం 10 గంటల



నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ బాగయత్ ఏఈ కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా క్రీడల పరిధిలోని లక్ష్మారెడ్డి కాలనీ సూర్య నగర్ హనుమాన్ సాయి విజయపురి కాలనీ మాస్టర్ చెఫ్ లైన్ నాగోల్ మెయిన్ రోడ్, వెంకటేశ్వర నగర్ సరస్వతి కాలనీ కె.వి.1 విద్యాలయం లక్ష్మీనారాయణ కాలనీ దేవేందర్ నగర్ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ వినియోగదారులు వ్యాపా-రస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ కిరణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# చిలుకా నగర్ డివిజన్ బ్యాంకు కాలనీ గ్యార్మి షరీఫ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





చిలుకానగర్, జనవరి 17 ( వాస్తవ తెలంగాణ ): చిల్కానగర్ డివిజన్ లోని బ్యాంకు కాలనీలోని దర్గా హజరత్ మదీనా షా ఆర్ హెచ్, హజరత్ అహమద్ షా బాబా ఆర్ హెచ్ లో మహమ్మద్ షర్ఫుద్దీన్ గౌస్, జాంగిర్, అబ్బాస్, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్యార్మి షరీఫ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి , చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి గ్యార్మీ షరీఫ్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని, దర్గాకు ప్రతి ఒక్కరూ వచ్చి తమ మొక్కులు తీర్చుకుంటున్నారని, తెలంగాణ రాష్ట్రంలో హిందూ ముస్లింలు అందరూ కలిసి సోదర భావంతో మెలుగుతున్నారని, అలాగే అందరూ ఒకరికి తో ఒకరు కలిసి మెలిసి ఉండాలని ఆ అల్లాను ప్రార్ధించినట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భద్రద్దీన్, గంధం నాగేశ్వర్ రావు, సంయోద్దీన్, తయాబ్,ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్,చేర్యాల శ్రీనివాస్, ఫోటో బాలు, రామానుజం, గూడూరు రమేష్ గౌడ్, మాస శేఖర్, పాపిరెడ్డి, అజాద్, మాకదూమ్,బాబా,జిలాని, పెద్ద ఎత్తున మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.


# బిజెపిపార్టీ కార్యకర్తలు దేశం వైపు పెద్దపల్లి జిల్లాలో నాయకులు ఒకవైపు అయోమయంలో కార్యకర్తలు

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:గత కొంతకాలంగా బిజెపిపార్టీ కార్యకర్తలు ఏం చేయాలో అర్థం కాని స్థితిలో అయోమయంలో ఉన్నారు ఎందరో సీనియర్ నాయకులు ఒకే జెండా పట్టిన వాళ్ళు అహర్నిశలు కష్టపడ్డవాల్లకు ఫలితం లేకుండా పోతుందని ఆవేదన చెందుతున్నారు పెద్దపల్లి జిల్లా బిజెపిపార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య గతంలో అధ్యక్షులుగా పని చేసినప్పుడు టీం వర్క్ పార్టీ బలోపేతనానికి సీనియర్ నాయకులు కార్యకర్తలు పని చేశారని ఆ తర్వాత వచ్చిన అధ్యక్షులు నాయకులు గ్రూపు రాజకీయాలు చేస్తూ కులాలకు తన అనుచరులకు మాత్రమే జిల్లా కార్యవర్గ పోస్టులు మండల పోస్టులు ఇష్టం వచ్చినట్టుగా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఉన్న సమయంలో రాష్ట్ర అధ్యక్షుడికి ఎలాంటి సమాచారం లేకుండా తన అనుచరులకు మాత్రమే ఇవ్వడం వల్ల పార్టీ నష్టపోయింది అని కష్టపడ్డ వాళ్లకు ఎలాంటి ఫలితం లేకుండా ఏ జెండా పట్టకుండా రామగుండం కార్పోరేషన్ పరిధిలో ఎలాంటి వార్డ్ బూతుకు తిరగని వాళ్లకు టికెట్లు ఇచ్చి సొంత నిర్ణయాలతో పెద్దపల్లి జిల్లా రామగుండం బిజెపి పార్టీని నష్టం చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు అసెంబ్లీ ఎన్నికల ముందు మళ్లీ గతంలో ఉన్న అధ్యక్షులు రాజీనామా చేయగానే కొత్త నియామకం అధ్యక్షుని పెట్టి మార్పు తీసుకొద్దాం అని గతంలో ఉన్న రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆధ్వర్యంలో మళ్లీ నూతనంగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా రావుల రాజేందర్ నీ నియామకం చేశారు కానీ సీన్ రిపీట్ అయింది మళ్ళీ అదే సొంత క్యాటగిరికి సంబంధించిన తన అనుచరులకే రాష్ట్ర అధ్యక్షుడు ప్రమేయం లేకుండా ఇష్టం వచ్చినట్టు పోస్టులు ఇచ్చాడని ,పెద్దపల్లి ఇంచార్జ్ రావుల రా%శీ%నాథ్ కమిటీలు చెల్లవని లెటరుప్యాడ్ ను విడుదల చేశారు బిజెపిపార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర అధ్యక్షునికి ఫిర్యాదు చేశారు. ఇకనైనా మార్పు రావాలి పార్టీని బలోపేతం చేసే వ్యక్తులు కావాలి పార్టీ కోసం కష్టపడ్డ వాళ్లను




గుర్తించాలి అని పార్టీలో గుసగుసలు వినబడుతున్నాయి. పార్టీ పన్ను కోసం వారి స్వతాహ స్వభావం కోసం పనిచేసే వాళ్లను పార్టీ అధిష్టానా%శీ% గుర్తించితే ఈ బాధలు ఉండవు అని పార్టీలో గుసగుసలు పెడుతున్నారు. కాషాయ జండా కోసం రక్తం చిందించే కార్యకర్తలు ఉన్నారని భారతీయ జనతా పార్టీ సిద్ధాంతా%శీ% కోసం ప్రజల కోసం పనిచేస్తుందని ఇలాంటి పార్టీలో ఊసరవెల్లిగా పార్టీలు మార్చే వ్యక్తులను తీసుకొని పార్టీ పరువు తీస్తున్నారని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే వాళ్లను గుర్తించి పార్టీని ముందుకు నడిపే వ్యక్తులను గురించి ఆలోచించాలని కార్యకర్తలు ఎవరికి చెప్పాలో అర్థం కాక పెద్దపల్లి జిల్లా రామగుండం పరిస్థితిని ఏం చేయాలో అర్థం కాని స్థితిలో ఉక్కిరిబిక్కిరి అవుతున్న కార్యకర్తలని సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు, ఎవరు అధ్యక్షులుగా వచ్చిన పార్టీలో కలిసికట్టుగా ఎవరు పనిచేయట్లేదని ఎవరి గ్రూపులు వాళ్లే పెట్టుకొని వాళ్ల అనుచరులకే బాధ్యతలు ఇస్తున్నారని అని రామగుండం ప్రజలు గుసగుసలాడుతున్నారు..

# సంగారెడ్డి జిల్లా బడిబాట 427 మంది విద్యార్థులు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ టి. మాణిక్యం :సంగారెడ్డి జిల్లాలో బడికి దూరంగా 427 మంది విద్యార్థులు ఉన్నట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. డిసెంబర్ 10 నుంచి జనవరి 16వ తేదీ వరకు సిఆర్పి లతో జిల్లా వ్యాప్తంగా సర్వే చేయించినట్లు చెప్పారు. బడికి దూరంగా ఉన్న పిల్లలను వారి కుటుంబాలతో మాట్లాడి అనవ-సరమైన పనులు చేయొద్దు బడికి పంపాలని సర్వే నిర్వహించారు. బడికి దూరంగా ఉన్న పిల్లలను సమీపంలోని పాఠశాలలో చేర్పిస్తామని వివరించారు ఆరు నుంచి 14 సంవత్సరాలకు ఉన్న పిల్లలందరూ పా-ఠశాలలకు వెళ్లేలా చూస్తామని తెలిపారు.

# రాత్రి వేళల్లో విచ్చలవిడిగా అక్రమ మట్టి రవాణా



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మనోహరబాద్ ఉమ్మడి మండలాలలో ప్రజా నాయకుల ముసుగులో రాత్రి వేళల్లో అక్రమంగా కొనసాగుతున్న మట్టి రవాణా పై అధికారుల ఉసే లేకుండా పోయింది రోజు రోజుకి రెచ్చిపోతున్న అక్రమార్కులు ఏకంగా రాత్రి సమయాల్లో ప్రవేట్ ప్రభుత్వ బుములంటు తేడా లేకుండా బారీ మొత్తంలో మట్టిని తవ్వి పరిశ్రమలకు అమ్ముకుంటున్నారు.ఈ విషయం పై సంబంధిత అధికారులు నాయనో బయనో తీసుకుని ఏమి తెలియనట్లు వ్యవహరిస్తున్నారు అని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి బారీగా గండి కొడుతూ సొమ్ము చేసుకుంటున్న అధికారులు గుత్తేదారలపై చర్యలు తీసుకోకపోవడం పై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.పలుమార్లు పిర్యాదు చేసిన పట్టించుకోని వైనం.గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న అక్రమ మట్టి రవాణా పై ఎన్ని పిర్యధులు వెళ్ళిన నమా మాత్రపు చర్యలు తిస్కోడం వలన అక్రమార్కుల దందా రోజు రోజుకీ అమాంతం పెరిగిపోయింది ఎవరు ఏమి చేయలేరు అనే ధీమాతో నిత్యం మూడు పువ్వులు ఆరుకాయలుగా వారి అక్రమ రవాణా ను కొనసాగిస్తున్నారు.ఇది ఇలానే కొనసాగితే భవిషత్తు లో వేరే పరిశ్రమలకు కేటాయించే భూమి పూర్తిగా పనికి రాకుండా పోతుంది అని తెలుస్తుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు, ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు మాత్రం రాత్రివేళలో జరుగుతున్న అక్రమ మట్టి దందాలను మాత్రం పట్టించుకోక పోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి, రెవెన్యు అదికారులు మట్టి తిప్పర్లను పట్టుకున్న నామమాత్రపు చాలను లు రాస్తున్నారు, మరి ఇప్పటికైన జిల్లా మైనింగ్ అదికారులు, మండల రెవెన్యు అధికారులు తాడు చర్యలు తీసుకుంటారో లేదో అని స్థానికులు వాపోతున్నారు.

# వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి2 తోట శ్రీనివాసులు గంగుల గారి చెర-ువుపల్లి గ్రామం నందు జరుగుతున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు ప్రయోజనం కలుగుతుందని ఈ కార్యక్రమం ద్వారా దూర ప్రాంతాల నుండి నీటిని తెచ్చుకునే బాధల నుండి మహిళలకు విముక్తి కలిగించడం కోసం 13 కోట్ల కులాయి కనెక్షన్స్,మాతా శిశు ఆరోగ్య రక్షణకు 14 వేల కోట్ల ఆర్థిక సహాయం, మహిళల గౌరవానికి రక్షణగా దేశవ్యాప్తంగా 12 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం జరిగిందని, వంటింటి పొగ నుండి మహిళలకు విముక్తి కలిగించడం కోసం 10 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడం జరిగిందని, 4 కోట్లకుపైగా పక్కా ఇలా నిర్మాణం జరిగిందని, మహిళలకు మెరుగైన జీవన పరిస్థితులు కల్పించడం కోసం 4 కోట్లకు పైగా విద్యుత్ కలెక్షన్లు మంజూరు చేయడం జరిగిందని,మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ఇలాంటి గొప్ప కార్యక్రమాలు ఎన్నో చేస్తూ ముఖ్యంగా పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నారని తెలియజేశారు.

# అంగన్వాడి రౌండ్ టేబుల్ సమావేశం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి లోని పుచ్చలపల్లి సుందరయ్య భవనం నందు సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో అంగన్వాడీల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి నుండి సమ్మెను కొనసాగిస్తామని ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా సమ్మెను కొనసాగిస్తామన్నారు సి ఐ టి యు జిల్లా నాయకత్వం సమాచారం అందించేంతవరకు సమ్మెను విరమించబోమని హెచ్చరించారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మండివైఖరి వీడి అంగన్వాడి సమస్యలను పరిష్కరించి అంగన్వాడీలకు అండగా నిలవాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి హద్దిన్ భాష సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య యూనియన్ నాయకురాలు ప్రేమేల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఆర్థిక స్వావలంబన సాధికారతే లక్ష్యం: మహేంద్ర రెడ్డి



కావలి(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ యూత్ వీక్ సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు వారి సహకారంతో ముసునూరు ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్న మహిళలకి టైలరింగ్ పై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా యూత్ అధికారి డాక్టర్ ఏ.మహేంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ మహిళలు స్వ-యం శక్తితో ఎదగాలని స్వయం ఉపాధిలో అనేకం ఉన్నాయి వాటిలో ఏదో ఒకటి ఎన్నుకొని వివిధ స్వచ్ఛంద సంస్థల ద్వారా ఇచ్చే ఉచిత శిక్షణలో పాల్గొని నైపుణ్యం సాధించి సొంతంగా ఆర్థిక పరిపుష్టి పొందాలని కోరారు తద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన సాధికారత సాధ్యం అవుతుందని అన్నారు.పూర్ పీపుల్ వాలంటరీ ఆర్గనైజేషన్ చేవూరి చిన్న మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తిగా ఎదగాలంటే టైలరింగ్ లాంటి వృత్తి శిక్షణ చేసి తద్వారా ఆర్థికంగా ఎదగాలని ఒకరి మీద ఆధారపడకుండా వారు ఆత్మగౌరవం గా జీవించగలరని అన్నారు.నైపుణ్యాలు అనేవి మహిళలకు టైలరింగ్ మాత్రమే కాకుండా కుట్లు అల్లికలు,బ్యూటిషన్ కోర్సు,కంప్యూటర్ కోర్సు,పెయింటింగ్ వాటిలో ఏదో ఒకటి వారి ఆర్థిక ఎదుగుదలకు కుటుంబ పోషణకు ఉపయోగపడతాయని తెలిపారు.రిటైర్డ్ ఎమ్మార్వో సిరాజ్ మాట్లాడుతూ మహిళలు తమ వంతుగా ఏదో ఒక నైపుణ్యాలను నేర్చుకొని వాటి ద్వారా ఆర్థికంగ బలపడలని కోరారు.టైలరింగ్ అనేది దానిని చిన్నచూపు చూడకుండా చక్కని నైపుణ్యాన్ని పొంది తద్వారా ప్రజల మన్ననలు పొందితే సమాజంలో మంచి గుర్తింపు పొందడమే కాకుండా ఆర్థిక ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు.జే.డీ ఫౌండేషన్ కన్వీనర్ మాకినేని అరుణ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి ఎంచుకొనే మార్గంలో కుట్టు శిక్షణ ఒక మంచి మార్గం అని ఆర్థికంగా బలపడటం అనేది తన కుటుంబమే కాకుండా అనేకమంది మహిళలకి స్ఫూర్తిగా ఉంటారని అన్నారు.జెడి ఫౌండేషన్ సభ్యురాలు పార్వతి శంకర్ మాట్లాడుతూ మహిళలకు పురుషుల కంటే ఎక్కువ మేధాశక్తి ఉంటుందని అందువలనే వాళ్లలో సహజంగా నైపుణ్యాలు ఉంటాయని వాటి ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చునని వాటిల్లో ముఖ్యమైనది టైలరింగ్ అని చెప్పవచ్చని అన్నారు.మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దిలీప్ కుమార్ రాయపాటి మాట్లాడుతూ మహిళలు స్వయంగా ఆర్థికంగా ఎదగడానికి చేతివృత్తులు ఉపయోగపడతాయని అందులో టైలరింగ్ అనేది ప్రముఖ భూమిక పోషిస్తుందని అన్నారు.టైలరింగ్ వృత్తిలో శిక్షణ తీసుకొని మంచి టైలర్ గా గుర్తింపు రానిస్తే సమాజంలో మంచి గౌరవం లభించడమే కాకుండా పేరు ప్రతిష్టలు పెరిగే అవకాశం ఉంటుందని అందువల్ల ప్రతి మహిళ చేతివృత్తులను నేర్చుకుని కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టైలరింగ్ నేర్చుకోవడంలో ఆసక్తి ఉన్న మహిళలు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# 31లోగా తీర్మానం చేయండి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :గ్రామాల అభివృద్ధి ప్రణాళికలపై ఉదయగిరి శ్రీశక్తి భవన్లో ఈవోపీఆర్డీ మల్లికార్జున సర్పంచులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 17 పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల అభివృద్ధికి అవసరమైన తీర్మానాలు చేయాలని చెప్పారు. సంబంధిత వివరాలను జనవరి 31వ తేదీ లోపు ఎంపీడీవో కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. తీర్మానం చేసిన పనులకు మాత్రమే నిధులు మంజూరు అవుతాయని చెప్పారు.

# జనగామ లో కూలిపోయిన వంతెన ను వెంటనే పునర్నిర్మాణం చెయ్యాలి సిపిఐ నాయకులు నిరసన



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ తొమ్మిదవ డివిజన్ పరిధిలోని జనగామ గ్రామం లో గోదావరివరదల కారణంగా కూలిపోయిన వంతెన ను వెంటనే పునర్నిర్మాణం చేపట్టాలని సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజు, నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్ లు సింగరేణి యా-జమాన్యం, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జనగామ లో కూలిన వంతెనను వారు పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ 2022 లో భారీ వర్షాల కారణంగా గోదావరినది కి వరదలు రావడంతో ఇట్టి వంతెన కూలిపోయిందని వారు పేర్కొన్నారు. ఇట్టి వంతెన కూలిన సందర్భంగా అప్పటి శాసన సభ్యులు చందర్ తో పాటు ఎం.పి వెంకటేష్, సింగరేణి, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సందర్శించి వంతెనను పునర్నిర్మాణం చేపడతామని చెప్పి సంవత్సరన్నర కాలం గడిచినా ఇప్పటికీ అట్టి హామీ నెరవేరలేదని, ఇట్టి విషయం లో గత కొన్ని నెలలు క్రితం వంతెన ను నిర్మించాలని సిపిఐ ఆందోళన చేపడితే స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఇంకా కొద్ది రోజుల్లో వంతెన మరమ్మతులు ప్రభుత్వం చేపడుతుందని, ఆందోళన ఎందుకు చేస్తున్నారని అన్నారని వారు పేర్కొన్నారు. ఇట్టి వంతెన కు నిధులు మంజూరు చేసినప్పటికీ ని ఎందుకు మరమ్మతులు వారు ప్రశ్నించారు. వంతెన నిర్మాణం చేపట్టక పోవడం వల్ల ఈ రోడ్డు గుండా వ్యవసాయ పనులకు వెళ్ళే రైతులు, శుభ, అశుభ కార్యక్రమాలు జరుపుటకు గోదావరినది కి వెళ్ళే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వానాకాలం లో మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. వంతెన నిర్మాణం కోసం మంజూరు ఐన నిధులు వాపస్ వెళ్ళే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ స్పందించి ఇట్టి కూలిన వంతెనను పునర్నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, గుంపుల కుమారస్వామి, జైపాల్ రెడ్డి, కల్వల జగన్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు కారం సినిమాలో విలన్లకు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడం అభ్యంతరకరం


**ఇప్టా నాయకులు కే.స్వామి తీవ్రంగా ఖండిస్తున్నాం.**

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:అర్థం పర్థం లేని సినిమాలు తీయడం పొంతనలేని పేర్లు పెట్టడం తెలుగు చిత్ర పరిశ్రమలో రాను రాను ఎక్కువవుతున్నదని,శృతి మించుతున్నదని ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ (ఇప్టా) జాతీయ కౌన్సిల్ సభ్యులు కే.స్వామి, తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నం లక్ష్మి నారాయణ లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సినిమా పరిశ్రమలో మందు ఎక్కువై మతి లేని కథలు రాయటం, డ్రగ్స్ కు బానిసలైన నిర్మాతలు చిత్రాలు నిర్మించటం, అజ్ఞానంతో మాటలు రాయటం , దుష్పరిణామాలకు దారితీస్తున్నదని వారు ఆరోపించారు. గుండాలకు, రౌడీలకు ఏవేవో పేర్లు పెట్టడం అలవాటుగా మారిందని, ఫ్యాషన్ అయిపోయిందని వారన్నారు. . ఈ సినిమాలో సుబ్రహ్మణ్యం అనే పేరున్న వ్యక్తి కలిస్తే మహనీయుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం పేరు పెట్టుకున్నావయ్యా అని అంటాడట. అయితే ఈ చిత్ర నిర్మాత దర్శకులకు మాటలు రాసే సన్నాసులకు మార్క్స్ లెనిన్లు మహానుభావులుగా కనబడలేదా? ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని ప్రబోధించి సమాజానికి గొప్ప సామ్యవాద సిద్ధాంతాన్ని అందించి



విప్లవాలకు ఊపిరి పోసిన ప్రణాళికలు రచించిన మార్క్స్ తెలియదా? జారు చక్రవర్తుల నుండి భూస్వాముల పీడన నుండి రష్యాను విముక్తం చేసిన అక్టోబర్ సోషలిస్ట్ రెవల్యూషన్ కి నాయకత్వం వహించిన మహా విప్లవకారుడు లెనిన్ గురించిన అవగాహన లేదా? కథలు రాసేముందు, పేర్లు పెట్టేముందు కాస్త ఇంగిత జ్ఞానం ఉండాలి కదా. ఇప్పటికైనా మించిపోయింది లేదని విలన్లకు పెట్టిన మార్క్స్, లెనిన్ అనే పేర్లు వెంటనే తొలగించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రగతిశీల వాదులు,ప్రజాస్వామ్య శక్తుల నుండి వ్యతిరేకత తీవ్రం కాకముందే తగిన చర్యలు గై కొనాలని వారు డిమాండ్ చేశారు.

# అప్పసముద్రంలో బీజేపీ జండా ఆవిష్కరణ



ఉదయగిరి జనవరి18 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండలం అప్పసముద్రంలో జిల్లా బిజెపి అధ్యక్షులు వంశీధర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన సమక్షంలో పది కుటుంబాల వారు మరియు యువకులు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఆయన బిజెపి కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు.. అనంతరం గ్రామంలో బిజెపి జెండాను స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారతీయ జనతా పార్టీలో యువత చేరడంశుభ పరిణామం అన్నారు.. రాబోవు రోజుల్లో భారతదేశంలో తిరిగి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి యువత కోరుకుంటుందని ఈ చేరికలు నిదర్శనం అన్నారు. రాబోవు ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం కోసం యువత ముందుకు రావడం అభినందనీయమన్నారు.. మారుమూల ప్రాంతమైన అప్పసముద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇక్కడ యువత పార్టీలో చేరడం మంచి పరిమాణంమన్నారు. ఈరోజు ప్రజల కోసం పనిచేస్తుందంటే ఏకైక ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ముందు దేశం, తర్వాత రాష్ట్రం , తర్వాత స్వంతం అనే పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీలో నాయకులు పనిచేస్తున్నారు అన్నారు. ఉదయగిరి ప్రాంతం నుండి వెంకయ్యనాయుడు మొదటిసారి భారతీయ జనతా పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొంది. ఇక్కడి ప్రజల ఆశీర్వాదాలతో ఉపరాష్ట్రపతి వరకు వెళ్లారని ఉదయగిరి ప్రాంతాల ప్రజల ఆధార అభిమానం మరువలేమన్నారు.. రాబోవు ఎన్నికల్లో కూడా భారతీయ జనతా పార్టీకి ఉదయగిరి ప్రాంత ప్రజలు ఆశ్వీరాదిస్తారని ఆశిస్తున్నామన్నారు. దేశం కోసం పనిచేయడం అంటే మన ఇంట్లో మన కుటుంబ సభ్యులకు డబ్బులు రావడం మన కుటుంబ సభ్యుల ఆస్తులు తీసుకోవడం కాకుండా.దేశంలో ఉన్నా బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం సరిగా చేయనప్పటికీ కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రంలో అన్ని అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఈమధ్య వికాసిత్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వాహనం ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించమన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులతోనే జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన నాయకులు దొడ్డం రెడ్డి పెంచల్ రెడ్డిదొడ్డం రెడ్డి పవన్ రెడ్డిదొడ్డం రెడ్డి రమణారెడ్డివేలమూరి శ్రీనివాసరెడ్డి వేలమూరి చిన్నారెడ్డి ఉదయగిరి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కదిరి వెంకట రంగారావు, బీజేవైఎం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వడ్డే శ్రీనాథ్ రెడ్డి ఉదయగిరి మండల కన్వీనర్ నెల్లూరు వెంకటస్వామి నాయుడు జిల్లా వైస్ ప్రెసిడెంట్ పులిచెర్ల నారాయణరెడ్డి దుత్తలూరు మండలహరిగోపాల్ రెడ్డి బిజెపి నాయకులు అన్నపురెడ్డి మురళీధర్ రెడ్డి ముడుమాల రమేష్ రెడ్డి మాజీ కిసాన్ బాషా జిల్లా వైస్ ప్రెసిడెంట్ మేకపాటి మాలాద్రి నాయుడుమైనార్టీ మోర్చా కోశాధికారి ఎస్ డి షాజహాన్ పాలకొల్లు నారాయణరెడ్డిమూలే మాధవరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు మాజీ మన్నేటి శ్రీనివాసరెడ్డి లెక్కమలేని రాజేష్ నాయుడు నంబూరి సురేష్ రెడ్డి ఆవుల రోశయ్య బిజెపి నాయకులు రాకేష్ వెంకటాద్రి బిజెపి నాయకులు, అప్ప సముద్రం యువకులు, స్థానిక బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి సీఎండీ బలరాం ని కలిసిన ఆల్ మైనారిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు




వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:రాష్ట్ర కార్యదర్శులు అస్గర్ ఖాన్ మరియు జాహిధ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సిఎండీ కార్యాలయంలో సీఎండీ శ్రీ బలరాం ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఆదిల్ షరీఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జియా అహ్మద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా ఖాజ మోయినోద్దీన్ మజహర్ ఫిరోజ్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కి సన్మానం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్. టి.మాణిక్యం: కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికైన అనంతరెడ్డిని సంగారెడ్డి లోని అంబేద్కర్ మైదానంలో బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంజీరా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మా అన్నయ్య కార్యదర్శి విఠల్,%శ్రీ% న్యాయవాది విజయ శంకర్ రెడ్డి, టీడీలు మచ్చేందర్, సత్యనారాయణ గౌడ్, నవాజ్ బ్రహ్మం సురేష్ కృష్ణ గౌడ్, నవీన్ పాల్గొన్నారు. కబడ్డీ ఆటలు యూత్ పిల్లలకు ఎంతో ఆరోగ్యమని ఆరోగ్యపరంగా రోజు వారు ప్రాక్టీస్ చేసుకుంటే కాబోయే కబడ్డీ అసోసియేషన్ రాష్ట్రస్థాయి జిల్లాసా-యి పోటీలకు ఎంపిక అవుతారని కోరారు.

# హాజీసాబ్ మరణం ముస్లిం కమిటికి తీరనిలోటు

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ జవహర్ నగర్ : జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, చెన్నాపూర్, దేవేందర్ నగర్ నివాసి మహ్మద్ హాజీసాబ్(82) మరణం ముస్లిం కమిటికి తీరనిలోటు అని భుదవారంరోజు పంపిన సంతాప ప్రకటనలో ఆసంస్థకు చెందిన అధ్యక్ష కార్యదర్శులు మహ్మద్ పాషామియా, టి.కాలేషా వెల్లడించారు. ఆయన మరణంపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ముస్లిం, ఇతర మైనారిటీ ప్రజల సఖ్యతను కాక్షించే వారిలో హాజీసాబ్ ఒకరు అని అనడం అతియోశక్తి కాదని వెల్లడించారు. ముదుస్వభావి, ఎవరిని నొప్పించని మనస్థత్వం ఆయన సొంతం అని కొనియాడారు. కమిటీ పట్ల విశ్వాసాన్ని, వినయ విధేయతలను ప్రదర్శించి, ఇతర సభ్యులకు ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. కమిటికి పెద్దదిక్కుగా నిలిచి, కష్టకాలంలో వెన్నంటి ఉ ఒన్నారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా లౌకిక ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతూ ముస్లిం కమిటీ చేపట్టిన ప్రతి హక్కుల ఉద్యమంలో ముందు నిలిచారని గుర్తుచేశారు. జవహర్ నగర్ ప్రాంతంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు తగ్గట్టుగా ప్రజల మౌళికమైన అవసరాలలో బాగమైన హిందు, ముస్లిం, క్రిస్టియన్ స్మశాన వాటికల పోరాటంలో హాజీసాబ్ తోపాటు అయన కుటుంబ సభ్యులు పోరాడిన విషయాన్ని తెలియజేశారు. కర్నాటక రాష్ట్రం, నారాయణ్ పూర్ నుండి 50 సంవత్సరాల కిందట జవహర్ నగర్ ప్రాంతానికి వలసవచ్చి స్థిరపడ్డారని అన్నారు. వెనుకబడిన తరగతులవారి అభివృద్ధికి ముస్లిం



కమిటీ చేసిన క్రుషిలో తనవంతు పాత్రను పోషించి, ఆదర్శంగా నిలిచిన హాజీసాబ్ గత నాలుగు సంవత్సరాలుగా తీవ్ర అనారోగ్యంతో బాదపడుతూ జనవరి-15, 2024, సోమవారం రోజు కానరాని లోకానికి వెళ్ళారని మహ్మద్ పాషామియా, టి.కాలేషా తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాలలో షేక్ చాంద్ పాషా, అల్లంచాయ్ రషీద్, అబ్దుల్ సత్తార్, ఎండి యాకూబ్, హాజీసాబ్ మరణాలు ముస్లిం కమిటిని తీవ్రంగా దెబ్బసిందని వెల్లడించారు. నేడు వారి ఉన్నతమైన ఆలోచనలు, ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ముస్లిం యువతపైననే ఉన్నదని ఈసందర్భంగా గుర్తుచేశారు.

# మౌలాలి ఉర్సు ఉత్సవలు ఘనంగా నిర్వహించుకుందాం: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :ఈ రోజు మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని మౌలాలి డివిజన్ లోని మౌలాలి గుట్ట మరియు గుట్ట చుట్టుపక్కల బస్తీ లలో స్థానిక అధికారులతో కలసి పర్యటించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు. ఈ సందర్భంగా శ్రీ మర్రి రాజశ-ేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ నెల 24 నుండి 31 వరకు మౌలాలి ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తున్నందున ఉత్సవాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని కాబట్టి వాళ్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. అందులో ముఖ్యంగా మౌలాలి గుట్ట పరిశుభ్రంగా ఉంచాలని, మంచి నీళ్ల ఏర్పాటు చేయాలని, టాయిలెట్స్ శుభ్రపరచాలని రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి మొబైల్ టాయిలెట్ లు కూడా ఏర్పాటు చేయాలని, రాత్రి పూట లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈసారి మౌలాలి ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని కోరారు. సకల సౌకర్యాలు లపించాలని ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు జిహెచ్ఎంసి మల్కాజిగిరి



డెప్యూటీ కమిషనర్ రాజు, ఈఈ లక్ష్మణ్, టౌన్ ప్లానింగ్ తుల్జా సింగ్, ఏఈ మధురిమ, ఎలక్ట్రికల్ వెంకటేష్, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అమ్మినుద్దీన్, బద్దం పరశురాం రెడ్డి, నవాబ్, ఇబ్రహీం, సత్తయ్య, గణేష్, మహేష్, సందీప్, నర్సింగ్ రావు, ఆది, బాలకృష్ణ మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# బోరంచ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 17 వాస్తవ తెలంగాణ న్యూస్) : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో బుధవారం గ్రామంలో సంక్రాంతి సంబరాలు నేపథ్యంలో గ్రామ యువత యువకులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.అందులో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ మేనేజ్మెంట్ సిందోల్ సంగారెడ్డి, మల్కన్నోళ మల్లేశం, జనార్ధన్, బైండ్ల శ్రీనివాస్ తెలిపిన ప్రకారం ఆరు టీమ్ లు పాల్గొన్నట్లు తెలిపారు.గత నాలుగు రోజులుగా ఆడటం జరిగింది అందులో బాగంగా ఈ రోజు చివరి ఫైనల్ మ్యాచ్ జరిగింది అని తెలిపారు.టోర్నమెంట్ మేనేజ్మెంట్ మాట్లాడుతూ... గ్రామానికి చెందిన గడిమే రామకృష్ణ టీమ్ విన్నర్ కావడం జరిగింది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ మేనేజ్మెంట్ సిందోల్ సంగారెడ్డి, మల్కన్నోళ మల్లేశం, జనార్ధన్, బైండ్ల శ్రీనివాస్ సునీల్,శ్రీశైలం , బాలకృష్ణ, వెంకట్, రాజు, గ్రామానికి చెందిన గని పటేల్, గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు



తదితరులు పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# విలేకరుల సంక్షేమం గురించి నిస్వార్ధ పోరాటం సాగిస్తున్న డాక్టర్ తనుగుల జితేందర్ రావు

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి:చార్మినార్ ఎక్స్ ప్రెస్ స్టేట్ ఇంచార్జ్ షేక్ మహబూబ్,66 17 జనవరి రాష్ట్రవ్యాప్త టీ. వై జె ఎఫ్ సభ్యత్వం పొందిన విలేకరులు సంక్షేమం కోసం డాక్టర్ తనుగుల జితేందర్ రావు సీనియర్ జర్నలిస్ట్ ఎనలేని పోరాటం సాగి-స్తున్నారని టీ.వై.జె.ఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్మెడ అనిల్ కుమార్ అన్నారు. టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ షేక్ మహబూబ్,రాష్ట్ర కోశాధికారి మఠం మమత గార్లతో కలిసి జహీరాబాద్ నియోజకవర్గ టీ.వై.జె.ఎఫ్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక సందర్భంగా ఆయన జహీరాబాద్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ విలేకరుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా జితేందర్ రావు సార్ మార్గదర్శకంలో పనిచేయడానికి జిల్లా కమిటీ సిద్ధంగా ఉందని అన్నారు.నూతనంగా టీజేవైఎఫ్. లో చేరే విలేకరులకు మంచి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు అన్నారు.ఈ సందర్భంగా జయరాబాద్ నియోజకవర్గం అధ్యక్షులుగా జానారెడ్డి, ఉపాధ్యక్షులుగా విశ్వనాథ్,ప్రధాన కార్యదర్శిగా చంద్రకళ తోపాటు పూర్తి స్థాయి కమిటీని




ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీ.వై.జె.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి మడపతి రాజశేఖర్,కోశాధికారి చింత శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యురాలు సంగీత,పటాన్చెరు మండల అధ్యక్షుడు హరీష్ రెడ్డి,నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టీ.వై.జె.ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ఈఆర్వోల తో సమీక్ష సమావేశం



నెల్లూరు. జనవరి 17(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :ఈనెల 22న ఓటర్ల తుది జాబితా ప్రచురణ చేయడానికి అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా రోల్ అబ్జర్వర్ శ్రీ పోలా భాస్కర్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో జిల్లాలో తుది ఓటర్ల జాబితా ప్రచురణకు సంసిద్ధత, జనాభా ఓటర్ల నిష్పత్తి, స్త్రీ పురుష ఓటర్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ శ్రీ ఎం హరి నారాయణన్, జిల్లాలోని ఈఆర్వోల తో సమీక్ష చేశారు. ఈ సమావేశంలో అబ్జర్వర్ పోలా భాస్కర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు, జాబితా సవరణ అంశాలకు సంబంధించి రికార్డులు పక్కాగా నిర్వహించాలన్నారు. వారానికి ఒకసారి రాజకీయ పక్షాలతో సమావేశాలు నిర్వహించా లన్నారు. రాజకీయ పక్షాల నుండి గాని, వ్యక్తుల నుండి గాని, మీడియాలో గాని ఫిర్యాదులు వస్తే వాటిపై చర్య తీసుకుని ఫిర్యాదు దారులకు సమాచారం ఇవ్వాల న్నారు. తుది ఓటర్ల జాబితా ప్రచురితం అయిన తర్వాత రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితా ఇవ్వాలన్నారు. జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలుగా వినియోగించనున్న పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో మౌలిక వసతులైన తాగునీరు ,టాయిలెట్లు ,విద్యుత్తు ,ఫ్యాన్లు, లైట్లు తదితర సౌకర్యాలు ఈనెల 25 లోగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, డిఆర్వో %ూ% .లవన్న, ఈఆర్వోలు విద్యాధరి, మలోల, శీనా నాయక్, మధులత, బాపురెడ్డి, ఓబులేసు, ప్రేమ్ కుమార్ కలెక్టరేట్ ఎలక్షన్ తాసిల్దార్లు, డిటీలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తాము రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి

జనవరి 17 కూసుమంచి వాస్తవ తెలంగాణ: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు కూసుమంచి అర్హులందరికి ప్రభుత్వ పథకాల లబ్ది అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి పథక లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళ్యాణలక్ష్మి పథకం క్రింద 12 మంది లబ్ధిదారులకు రూ. 1,00,116 ల చొప్పున రూ. 12,01,392 లను అందజేసినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, కూసుమంచి ఎంపిడివో ఆర్. రమాదేవి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సులో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 17 వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిజాంపేట్ మండలం దామరచర్ల గ్రామంలో శివార్ లో ఆయిల్ ఫార్మ్ మొక్కలు నాటి వాటి సాగు విషయాలు ఉద్యాన వన అధికారులను అడిగి వాటి సాగు విషయాలు అడిగి రైతు లకు అవగహన కల్పించి కొత్త విషయాలు అగ్రికల్చర్ అధికారులు రైతులకు ఎకరాకు 57మొక్కలు 20 రు ఒకటి ప్రభుత్వం తరుపున ఉంటుందని తెలియపరిచారు.ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ లింగారెడ్డి.భాస్కర్ సెట్ మాజీ ఆత్మ చేర్మెన్.సీడీసీ మాజీ చైర్మెన్ నర్సింహా రెడ్డి. రాంచ్చేందర రెడ్డి.జితేందర్ రెడ్డి కిష్టన్న. హన్మడ్లు. శ్రీనివాస్ రావ్, శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి. శివకుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు గ్రామ పెద్దలు గ్రామస్తులు వివిధ గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.





# కల్లుగీత కార్మిక సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన స్థానిక ఎస్ఐ మూడ్ అంబ్రయ్య

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 17 వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బుధవారం స్థానిక పోలీస్ కార్యాలయంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కమిటీ రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను మానూర్ ఎస్ఐ మూడ్ అంబ్రయ్య చేతుల మీదుగా కల్లుగీత కార్మిక సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అనంతరం కల్లుగీత కార్మిక సంఘం ఖేడ్ డివిజన్ గౌరవ అధ్యక్షులు నర్సింహా గౌడ్, ఖేడ్ అధ్యక్షులు భూమా గౌడ్ ,మానూర్ మండల గౌరవ అధ్యక్షులు రామచందర్ గౌడ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, స్థానిక ఎస్ఐ మూడ్ అంబ్రయ్య ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఖేడ్ డివిజన్ గౌరవ అధ్యక్షులు నర్సింహా గౌడ్, ఖేడ్ అధ్యక్షులు భూమా గౌడ్ ,మానూర్ మండల గౌరవ అధ్యక్షులు



రామచందర్ గౌడ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బోరంచ గ్రామంలో గడప గడపకు రాములోరి అక్షింతలు

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 17 వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో బుధవారం గ్రామంలో రామ మందిరం ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా అక్షింతల వితరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి అక్షింతల , యువత నిర్వహించారు. జై శ్రీరామ్ నినాదాలతో ముద్రలు వితరణ చేసారు. హనుమాన్ మందిరంనుంచి బయలుదేరి గ్రామ అక్షింతలు పంపిణి చేస్తూ అన్ని కులాల వారు భాగస్వామ్యంతో దిగ్విజయంగా పూర్తి చేసా-రు ఈ గ్రామ సర్పంచ్ రేణుక పండరి ఎంపీటీసీ రాములు గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.



# న్యూడెమోక్రసీ పార్టీ నుండి కారింగుల వెంకన్నను బహిష్కరిస్తున్నాం

**CPI(ML) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి గంట నాగయ్య**

సూర్యాపేట టౌన్, జనవరి 17 (వాస్తవ తెలంగాణ న్యూస్) :సూర్యాపేట జిల్లా కేంద్రంలో కామ్రేడ్ చంద్ర పుల్లా రెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో %జూ× (మీా%) న్యూడెమోక్రసి డివిజన్ కార్యదర్శి గంట నాగయ్య తెలిపారు.కారింగుల వెంకన్న ప్రజాపంథాలో చేరినట్లుగా పేపర్లో,సోషల్ మీడియాలో వార్త వచ్చింది. గత కొంత కాలం నుంచి ఇతను పార్టీకి సంబంధం లేకుండా వుంటున్నాడు. అనేక అంశాలు, డబ్బులు లావాదేవిల విషయాలలో పంచాయతేలు చేస్తున్నాడు. ఈ విషయం పార్టీ దృష్టికి వచ్చింది. ఇంకా అనేక అంశాలు మా దృష్టికి వచ్చాయి. ఈ విషయాలను ప్రజాపంథా వారు వస్తే వాటిని నిరూపిస్తాం. బయటికి పోయిన వారంత పనికిరాని వారని ప్రచారం చేయడం మా ఉద్దేశం కాదు. పార్టీ నుంచి ఎందుకు పోతున్నాడు చెప్పాల్సిన బాధ్యత ఉన్నది. కానీ రాజకీయంగా ఎలాంటి చర్చ చేయలేదు. వ్యక్తిగత పోకడలు, వ్యక్తి గత పంచాయతీలన్ని నిర్మాణ వ్యతిరేకంగా చేస్తున్నట్లు అందరికీ తెలిసిందే. అందుకనే పార్టీ నుండి




బహిష్కరిస్తున్నట్లు డివిజన్ కమిటీ ప్రకటిస్తుంది.ఈ సమావేశంలో %ూ×ఖమీ% జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, %×ఖీఖ% జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, డివిజన్ నాయకులు కాకి మోహన్ రెడ్డి, %ణూాఖ% జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్, డివిజన్ నాయకులు సంపేట కాశయ్య, దేసోజు మధు, పోరెండ్ల దశరద,అరుణోదయ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె వెంకన్న, పెరబోయిన అవిలయ్య, దండి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కి వైసిపి సహకారం.

**ఒకవైపు శత్రుత్వం..! మరోవైపు స్నేహం ?**
**అయోమయంలో మండల ప్రజలు**

ఉదయగిరి జనవరి 17 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :నియోజకవర్గ కేంద్రం అయిన ఉదయగిరి లో అధికార వై సి పి పార్టీ కి ప్రతి పక్ష తెలుగుదేశం పార్టీకి పచ్చగడ్డి వేస్తే భగ్గు మంటుంది. కక్ష సాధింపులు, కేసులు లాంటి వాటితో ఉదయగిరి రాజకియం వేడెక్కింది. ఇది నాణేనికి ఒక వైపు మాత్రమే.... రెండో వైపు ఇద్దరికీ స్నేహ సంబంధాలు ఉన్నాయని భోగి పండుగ రోజు వెంకట్రావు పల్లిలో జరిగిన కోడి పందేలు నిరూపించాయి. వివరాల్లోకి వెళితే భోగి పండుగ రోజు ఆదివారం వెంకట రావు పల్లి సమీపంలో కోడి పందేలు నిర్వహిస్తున్నారన్న సమాచారం తో ఉదయగిరి పోలీసులు నిర్వహణ స్థలం లోకి వెళ్లి కొందరిని అదుపులోకి తీసుకున్నారు. వారిని పోలీసు స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన వారిలో తెలుగుదేశం పార్టీ ఉదయగిరి మండల ఎస్సి సేల్ నాయకుడి మనుషులు ఉన్నారు. సదరు నాయకుడు పోలీసులకు నచ్చచెప్పే ప్రయత్నం చేయగా పోలీసులు ఒప్పుకోలేదు. వెంటనే తెలుగుదేశం పార్టీ నాయకుడు వై సి పి మండల కన్వీనర్ కు ఫోన్ చేయగా ఆయన వెంటనే స్పందించి నిందితులను కాపాడే ప్రయ-



త్నం ముమ్మరం చేశారు. కానీ చట్టం ముందు అందరూ సమాన-మేనంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఉదంతం పట్ల ఇరు పార్టీ ల కార్యకర్తలు తీవ్ర అచ్చర్యం వ్యక్తం చేశారు. సమస్యలు నాయకులకు వస్తే అందరూఒకటఅవుతారా.... ఈ ఉదంతం పార్టీ శ్రేణులకు ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తుంది అంటూ మండలం లో చర్చలు జోరందుకున్నాయి... ఏది ఏమైనా పోలీసుల తీరుపట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ఇరు పార్టీల్లోనూ కోవర్టులు ముమ్మరంగా ఉన్నారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కూడా ఇ రు పార్టీల నేతలు కలిసి పని చేస్తారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# అయ్యప్ప స్వామి దీక్షతో పలువురి లో మార్పు

**రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్**

సూర్యాపేట,జనవరి 17 (సుధీనం న్యూస్) :అయ్యప్ప స్వామి మాల ధరించి మండల కాలం దీక్షను పూర్తి చేసుకొని ఇరుముడితో శబరిమలకెళ్తున్న భక్తులకు రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని అయ్యప్ప స్వామి దేవాలయం లొ పట్టణానికి చెందిన బడుగుల యశ్వంత్ స్వామి, తో పాటు భూపతి శ్రీనివాస్ స్వామి, శేషగాని శ్రీనివాస్ స్వామి ల ఇరుముడి మహోత్సవం లొ ఆయన పాల్గొన్నారు .ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కఠోర మైన నియమాలు ఉన్న అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టి మండల కాలం పాటు దీక్షను కొనసాగించి శబరిమల లోని అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. అయ్యప్ప దీక్షతో పలువురులో మార్పు వచ్చి,తద్వారా భక్తి భావం పెరుగుతుందన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లొ బీమారం సర్పంచ్ బడుగుల శ్రీనివాస్ యాదవ్,అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ



సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రంగు ముత్యరాజు, పి ఆర్ టి యు నాయకులు గుండేటి లక్ష్మణ్ రావు, కైరంకొండ రమేష్ , అయ్యప్ప స్వామి భక్తులు సందీప్, దేవయ్య, భూపతి లింగయ్య, రాఘవ శెట్టి,ఆలయ పూజారులు సతీష్ శర్మ, కోటి శర్మ,తోపాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# షవర్మా బాధితులను పరామర్శించిన కార్పొరేటర్, ఫుడ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీకాంత్


వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్ (జిహెచ్ఎంసి):లోతుకుంట లోని గ్రిల్ హౌస్ లో షవర్మా తిని దాదాపు 15 మంది పైన అస్వస్థతకు గురై కంటోన్మెంట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను మంగళవారం అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఫుడ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీకాంత్ తో కలిసి పరామర్శించారు.అల్వాల్ లోతుకుంటలోని బస్టాండ్ కు ఆనుకుని ఉన్న గ్రిల్ హౌస్ హోటల్ లో షవర్మా తిన్న యువతి యువకులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.వాంతులు విరోచనాలతో అస్వస్థతకు గురై హర్ష ఆసుపత్రి మరియు కంటోన్మెంట్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు.ఈ సంఘటన స్థానికుల్లో కలకలం సృష్టించింది.అయితే, అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకులను ఆసుపత్రి డాక్టర్ ను కలిసి బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.బాధితులకు తగిన వైద్య సేవలు అందించాలని సూచించారు. విజయ శాంతి వెంట ఆసుపత్రిలో



బాధితులను పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు ప్రేమ్ కుమార్ జార్జ్ ఉన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న టిపిసి సభ్యులు మద్ది శ్రీనివాస్ రెడ్డి

జనవరి 17 ఖమ్మం న్యూస్ :పాలేరు నియోజకవర్గంలో మంత్రివర్యులు పొంగులేటి విస్తృత పర్యటన తిరుమయపాలెం ప్రభుత్వ ఆసుపత్రి లో ఆకస్మిక తనిఖీ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను, అడిగి తెలుసుకున్న మంత్రివర్యులు కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మద్ది తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు పాలేరు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. నియోజకవర్గం లోని , నేలకొండపల్లి మండలంలో నేలకొండపల్లి, బోదుల బండ, కూసుమంచి మండలంలోని కూసుమంచి, నరసింహులగూడెం, చౌటపల్లి గ్రామాలలో, తిరుమలాయపాలెం మండలంలోని తిరుమలాయపాలెం, బచ్చోడు పాతర్లపాడు , గోల్ తండా, జింకల తండ గ్రామాలలో, ఖమ్మం రూరల్ మండలంలోని చింతపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాలలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. కూసుమంచి లో 12 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. తిరుమలాయ-పాలెం ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించి డాక్టర్ల, సిబ్బంది రాకపోకల వివరాలను, హాజరు పట్టిని, మిగతా వివరాలను పరిశీలించి ఉన్నత అధికారులతో చరవాణిలో మాట్లాడి, విధులకు



హాజరు కాని సిబ్బంది పై తగు చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. బచ్చోడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామసహాయం అరవింద్ రెడ్డి గారి తల్లి దశ దిన ఖర్మకు, హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. నియోజవర్గంలో ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని, అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలకు జారీ చేశారు. పేద ప్రజల పక్షాన నిలుస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి డా// మది శ్రీనివాస్ రెడ్డి, బేబీ స్వర్ణకుమారి, చావా శివ రామకృష్ణ, జొన్నలగడ్డ రవి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల తల్లిదండ్రులకు అండగా కళ్యాణ్ లక్ష్మి

**ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 17 వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయ-ణఖేడ్ పట్టణం పరిధిలో ఆడిటోరియం సమావేశంలో బుధవారం కళ్యాణ్ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి చేతుల మీదుగా పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ....గత ప్రభుత్వం లీడర్ లు ప్రజలకు అప్పిన చెక్కలు ప్రజా సంక్షేమం దృష్ట్యా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల అనుసరం కాంగ్రెస్ పాలనలో అందరికి సంక్షేమ పథకాలు అందాలన్నదే తమ లక్ష్యం అని ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు



. సర్పంచ్ లు. ఎంపీటీసీ లు అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ బీసీలకు పుట్టినిల్లు



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ వేగేశన నరేంద్ర వర్మ బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమమును పట్టణ బీసీ నాయకులతో కలసి సమావేశం నిర్వహించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు కి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించి అనంతరం సర్దార్ జ్యోతి రావు పూలే కి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ సందర్బంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ... ఒక్క అవకాశమని అడిగి అధికారం లోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి బీసీ సోదరులకు తీరని అన్యాయం చేసారన్నారు సరైన ఆర్థిక ప్రణాళిక లేకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థని అతలాకుతలం చేసి బిసిలకు ఉపాధి అవకాశాలు, అభివృద్ధి లేకుండా చేసారన్నారు బీసీలకు వెన్నుదన్ను గా నిలిచిన పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీ నే అని అన్నారు దేశంలోనే మొట్టమొదటిసారి గా బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికీ అన్ని విధాలా అండగా నిలవాలని తెలుగుదేశం పార్టీ నిర్ణంచుకోంది అనంతరం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయప్రకాశ్ మాట్లాడుతూ... టిడిపి ప్రభుత్వ హయాంలో విదేశాల్లో చదవాలనుకునే పేద విద్యార్థుల కలలను నె-రవేరస్తూ ప్రతి విద్యార్థికి రు.10లక్షలు సహాయము చేశారు కుల వృత్తులు చేసుకునే వారికీ 90%సబ్సిడీతో పనిముట్లు అందించారు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో టిటిడి చైర్మన్ లాంటి గౌరవ ప్రధమైన పదవులు బిసిలకు ఇస్తే ఇప్పుడు 90%నామినేటెడ్ పదవులు ముఖ్యమంత్రి సామజిక వర్గానికి ఇచ్చారు ఈ కార్యక్రమం లో బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# మ్యాచ్ నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు.

**ప్రేక్షకులకు అసౌకర్యం కలగకుండా చర్యలు: కమీషనర్ సుధీర్ బాబు ఐపిఎస్**

జనవరి 25 నుండి 29 వ తేదీల మధ్య ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఐదు రోజుల పాటు జరగనున్న టెస్ట్ క్రికెట్ మ్యాచ్ నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్, డిసిపి మల్కాజ్ గిరి పద్మజ ఐపిఎస్, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో ఉప్పల్ స్టేడియంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ గారు మాట్లాడుతూ, ఉప్పల్ స్టేడియంలో జరిగే క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణ ఎంతో ప్రతిష్టాత్మకమైనదని, రాచకొండ కమిషనరేట్ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప అవకాశం అని, తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న టెస్ట్ క్రికెట్ మ్యాచ్ నిర్వహణలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టికెట్ల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని , హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. కూల్ డ్రింక్స్, ఇతర ఆహార పదార్థాల ధరలు నిబంధనల మేరకు ఉండేలా చర్యలు తీసుకోవాలని %ఎజూా% అధికారులను ఆదేశించారు.



స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవ-సరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. పాసుల జారీలో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించాలని అధికారులను ఆదేశించారు. నకిలీ టికెట్లు అమ్మేవారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, టికెట్ల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు, వైస్ ప్రెసిడెంట్ దల్జిత్ సింగ్, %ఎజూా% సెక్రెటరీ దేవరాజు డిసిపి మల్కాజ్ గిరి పద్మజ ఐపిఎస్, అడ్మిన్ డీసీపీ ఇందిర, ఎస్బి డీసీపీ కరుణాకర్, ట్రాఫిక్ డీసీపీ మల్కాజిగిరి అదనపులు డీసీపీ వెంకట రమణ, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానలో పండ్లు పంపిణీ

**-తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భంగా**

పాలకుర్తి,జనవరి 17(వాస్తవ తెలంగాణ):పాలకుర్తి మండల కేంద్రమ-ంలో ప్రశ్నించే గొంతుక క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్నకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వ దవాఖాన లో రోగులకు పండ్లు పంపిణీ చేసిన పాలకుర్తి మండల అధ్యక్షులు కాసోజు బ్రహ్మాచారి.ఈ సందర్భంగా మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో ఎంపీ లేదా ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో తీన్మార్ మల్లన్న కి స్థానం ఇవ్వాలని, వారినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో, రాయపర్తి మండల అధ్యక్షుడు గాడి పెల్లి యాకన్న అలాగే నాయకులు బెల్లి సతీష్,,అఖిల్ ,సారయ్య, గణేష్ లు పంపిణీ చేశారు.



# సిపిఎం రాష్ట్ర కార్యదర్శిని పరమాసించిన సంగారెడ్డి నాయకులు.

వాస్తవ తెలంగాణ సంగారెడ్డి న్యూస్ టి మాణిక్యం :సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం ఆరోగ్య సమాచారాన్ని హైదరాబాదులోని ఏఐజి హాస్పిటల్ లో బుధవారం సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జయరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్యతిమేలా మాణిక్ తదితరులు పాల్గొన్నారు.



# గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాలగని యాకయ్య గౌడ్

పాలకుర్తి,జనవరి 17(వాస్తవ తెలంగాణ):జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదేశాను సారంగా విస్నూర్ గ్రామానికి చెందిన బాలగాని యాకయ్య గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.పాలకుర్తి మండల కేంద్రంలోని పాలకుర్తి కళ్యాణ మండపంలో గౌడ జన కుల పోరాట సమితి జనగామ జిల్లా అధ్యక్షులు తాళ్ల సోమనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రంలో ముఖ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో జనగామ జిల్లా వివిధ మండలాలలో గౌడుల సంక్షేమం కోసం గౌడ కార్మికుల సమస్యల కోసం వారి అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేయాలని పాలకుర్తి మండలంలోని విసునూరు గ్రామానికి చెందిన బాలగని యాకయ్య గౌడ్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి గిరగాని సమ్మయ్య గౌడ్ పాలకుర్తి మండల



అధ్యక్షులు పొడి శెట్టి వెంకన్న గౌడ్ జిల్లా నాయకులు మండల నాయకులు పూజారి నారాయణ గౌడ్ కుమారస్వామి గౌడ్ యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి 200 రోజులు

**-అన్నం పరబ్రహ్మ స్వరూపం వితరణ చేయడం మహా భాగ్యం**

పాలకుర్తి జనవరి 17(నమస్తే, హైదరాబాద్): అన్నం పరబ్రహ్మ స్వరూపం అనీ దాన్ని అవసరార్థులకు వితరణ చేయడం మహా భాగ్యమని లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ పూర్వ జిల్లా గవర్నర్ లు కన్న పరశురాములు, డా. డి. లవకుమార్ రెడ్డి అన్నారు. బుదవారం ఉదయం చంపక్ హిల్స్ లోని మాతా శిశు సంరక్షణ ఆసుపత్రి ఆవర-ణలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో వారు పాల్గొని మాట్లాడారు. లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ జిల్లా పరిధిలో ఉన్న రీజియన్ 6, 7 సారథుల ఆధ్వర్యంలో గత 200 రోజులుగా జనగామ ప్రభుత్వ మాత శిశు సంరక్షణ ఆసుపత్రి ఆవరణ లో నిర్వహిస్తున్న ఉచిత నిత్య అల్పాహార వితరణ కార్యక్రమం జిల్లా గవర్నర్ ఎన్. వెంకటేశ్వర్ రావు మార్గదర్శనంలో విజయవంతం అయిందని పూర్వ గవర్నర్ లు అభినందించారు.ఇప్పటివరకు సుమారు పది లక్షల రూ-పాయలతో, ప్రతి నిత్యం ఉదయం 08:30 గంటలకు సుమారు 300 మంది అవసరార్థులకు, హాస్పిటల్ కు వచ్చే పేషెంట్ తాలుకు సహా-యకులకు, నిరుపేదలకు నిర్వీరామంగా ప్రతినిత్యం అందుబాటులో నాణ్యత తో కూడిన భోజనం అందించడం జరుగుతున్నదని రీజియన్ చైర్మన్ లు కే. రాజశేఖరరెడ్డి, రాపాక విజయ్, కోఆర్డినేటర్లు జైన రమేష్, బాష్యం రఘు తెలియచేసారు.ఈ కార్యక్రమ నిర్వహణకు సహాయ పడుతున్న వివిధ దాతలకు, జనగామ, పాలకుర్తి రీజియన్ ల పరిధిలోని జోన్ చైర్మన్ లు, సుమారు 25 క్లబ్ ల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, ముఖ్య నాయకుల కృషి ప్రశంసనీయమని తెలిపి కేక్,



పండ్లు, స్వీట్లు పంచారు, ఇలాగే సంవత్సరం మొత్తం పూర్తి చేస్తామని తెలిపారు.ఈ రోజు దాతలుగా ముందుకు వచ్చిన లయన్ ఉప్పుగల్ల రవీందర్, గ్యాట్ లీడర్ లయన్ గంగిశెట్టి ప్రమోద్ లను సన్మానించారు. కార్యక్రమం నిర్వహన బాధ్యులు మధు, సురేష్, పూర్వ రీజియన్ చైర్మన్లు సి.ఉపేందర్ రెడ్డి,అల్లాడి ప్రభాకర్, నాగబండి రవీందర్, కుర్రేముల యాదగిరి, గ్యాట్ లీడర్ కృష్ణ జీవన్ బజాజ్, జోన్ చైర్మన్ పప్పు వెంకట్ రెడ్డి, బజ్జూరి వేణుగోపాల్, రవీందర్ రెడ్డి, వివిధ క్లబ్ ల బాధ్యులు అల్లాడి మహేష్, అంబటి రాజయ్య, బీజ్జల నవీన్ గుప్తా, బచ్చు రఎ-సేష్,శివరామ కృష్ణ,వెంకట్ మల్లారెడ్డి, ఎంసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్లాయపల్లిలో వైసీపీ ఆత్మీయ సమావేశం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండలం పుల్లాయపల్లిలో వైసీపీ ఆత్మీయ సమావేశం జరిగింది. వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. పుల్లాయపల్లి వైసీపీ నాయకుడు కంభాల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బెంగళూరు, హైదరాబాద్లో ఉన్న నాయకులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ.. 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.



# అందరి అభిప్రాయం మేరకు కంభం. విజయరాజు ను నిర్ణయించాము

**వైయస్సార్ పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఆళ్ళ నాని.**

ఏలూరు వాస్తవ తెలంగాణ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరి అభిప్రాయం మేరకే చింతలపూడి నియోజకవర్గ అభ్యర్థిగా కంభం విజయరాజును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించారని వైసీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని తెలిపారు. శ్రీరామ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆళ్ల నానిని కంభం జయరాజు మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చం అందజేసి టిక్కెట్టు రావడానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యం మేరకు 175 సీట్లు గెలవడం ఖాయం అన్నారు. నాయకులు, కార్యకర్తలను కలుపుకుంటూ సీనియర్ల సలహాలు సూచనలు తీసుకుని పార్టీని మరింత బలోపేతం చేసి చింతలపూడిలో ఎమ్మెల్యేగా విజయం సాధించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఇడా చైర్పర్సన్, వైసిపి ఏలూరు నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్, ఏపీ మెడికల్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ దిరిశాల వరప్రసాద్, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవిలు, మాజీ చైర్మన్ మంచెం మై బాబు, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్ బాబు, కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మున్నుల జాన్ గుర్నాథ్, పలువురు కార్పొరేటర్లు, బీసీ సంఘం నాయకులు కిలాడి దుర్గరావు, గంట ప్రసాదరావు, ప్రముఖులు సుబ్బరాజు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అయోధ్య శ్రీ రాములవారి అక్షింతల వితరణ

సూర్యాపేట, జనవరి 17 (వాస్తవ తెలంగాణ న్యూస్) : విశ్వహిందూ పరిషత్ సభ్యుల ఆధ్వర్యంలో అయోధ్య రాముల వారి అక్షింతల వితరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు కు విశ్వహిందూ పరిషత్ సభ్యులు అక్షింతలు అందజేశారు. అనంతరం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) సభ్యులు తపస్ డైరీ ని అందజేశారు.



# దశదినకర్మకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



దేవరుప్పుల (వాస్తవ తెలంగాణ) దేవరుప్పుల కడవెండి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ దుబ్బాక కవిత మామ రత్నాకర్ రెడ్డి తండ్రి దుబ్బాక వెంకటరెడ్డి దశదినకర్మకు బుధవారం హాజరైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ,బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి , మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల అధికార ప్రతినిధి సుడిగేలా హనుమంతు, వైస్ ఎంపీపీ కత్తుల విజయకుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, కడవెండి గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్, ఉప సర్పంచ్ కాశ బోయిన నాగేష్, సర్పంచ్ మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి, మూడ శంకర్ నాయక్, వంగా వెంకటేశ్వర్లు, గొడుగు మల్లికార్జున్ , బానోతు యాకు, జిల్లా గ్రంథాల డైరెక్టర్ కారుపోతుల బిక్షపతి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్, ఏఎంసి డైరెక్టర్ కూతాటి నరసింహులు , ఎర్రం రెడ్డి సంజీవరెడ్డి, పోతిరెడ్డి అంజిరెడ్డి, రైపిల్ రెడ్డి , వెంకట్ రెడ్డి, పాము కుంట్ల శ్రీనివాస్, జిట్టా కొమరయ్య, బాష్పాక కుమార్, లక్ష్మీనారాయణ , బక్కాజీ, కోలా యాదయ్య, మాజీ సర్పంచ్ పడమటి కొమరయ్య, పెద్ది రవీందర్, బాలు నాయక్, పాల్గొన్నారు

# జగిత్యాల జిల్లాలో భూ పోరాట నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి.

**ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలందరికీ ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలి.**


**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్**

సూర్యాపేట టౌన్ , జనవరి 17 (వాస్తవ తెలంగాణ న్యూస్): ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివాసముంటున్న పేదలందరికీ ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని, జగిత్యాల జిల్లాలో పోరాట నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, జైలుకు పంపిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. బుధవారం మల్లు వెంకట్ నరసింహ రెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలోని సర్వేనెంబర్ 437 లో సుమారు 387 ఎకరాలలో ఇండ్లు లేని పేదలను సమీకరించి గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న సుమారు 4వేల మంది పేదల గుడిసెలను అర్ధరాత్రి రెవెన్యూ, పోలీసు అధికారులు దౌర్జన్యంగా జేసీబీ లలో గుడిసెలను తొలగించి నిప్పుపెట్టి తగులబెడుతున్న తరుణంలో ఇటువంటి దుందుడుకు చర్య సరైందికాదని అడ్డుకున్న 30మంది భూ పోరాట నాయకులు, పేదలపై అక్రమ కేసులు బనాయించి 9 మందిని జైలుకు పంపిన నేతలను తక్షమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తారని భావించిన పేదల పై నెల రోజులలో ప్రభుత్వం పేదల పై దౌర్జన్యంగా దాడులు చేయడం సిగ్గుమాలిన చర్యని, ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో అనేక జిల్లాల్లో ప్రభుత్వ భూములను ఆక్రమించిన రియల్ ఎస్టేట్ గద్దలజోలికి పోకుండా పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదల పై దాడులు దౌర్జన్యాలు మానుకోవాలని , ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇండ్ల స్థలాలతో పాటు 15లక్షలు ఆర్థిక సహాయం చేసి ఇండ్ల నిర్మాణం కోసం సహకరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో హామీని నిలబెట్టుకోవాలని హితవు పలికారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం ఉన్నారు.



# ఆర్మూర్ హౌసింగ్ బోర్డు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ రామ రక్ష స్తోత్ర పఠనం

ఆర్మూర్ జనవరి 17 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ లోని హౌసింగ్ బోర్డు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయము లో శ్రీ రామ రక్ష స్తోత్ర పఠనం మొదలుపెట్టారు. దేవతలు నిర్మించిన పవిత్ర నగరం సాక్షాత్తూ ఆ రాముడే నడయాడిన పవిత్ర నేల.త్రేతాయుగం నాటి రామ రాజ్యానికి నిలువెత్తు నిలయం,ఎట్టకేలకు దశాబ్దం నాటి కళ హిందువులకు నేరవెరబోతుంది. జనవరి 22 వ తేదీన బాల రాముడు విగ్రాహాని ప్రతిష్టించబోతున్నారు. ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పెద్ద యెత్తున అంగరంగ వైభవంగా నిర్వహించడానికి సంకల్పం జరుగుతుంది.సుమారుగా 492 సంవత్సరాల నుండి అయోధ్య రామాలయం వివాదాలకు దారితీసింది.ఎన్నో ఉద్యమాల తరువాత సుప్రీం కోర్టు 2.77 ఏకరాల స్థలాన్ని కోట్లాది హిందువుల ఆకాంక్షలకు అనుగుణంగా అయోధ్య లో రామ మందిర నిర్మాణానికి ఆ స్థలం రామ మందిర ట్రస్ట్ కు ఇవ్వడానికి సుప్రీం కోర్టు తీర్పును ఇచ్చింది.ఆ తరువాత రామాలయ నిర్మాణం ప్రారంభమైంది.జనవరి 22 న అయోధ్య లోని ఆలయ గర్భ గుడి లో శ్రీ రాముడి విగ్రహ ప్రతిష్ట జరుగుతుంది. ఈ ఉత్సాహాన్ని జనవరి 14 తేదీ మకర సంక్రాంతి రోజున మొదలుపెట్టి పది రోజుల పాటు ప్రాణా ప్రతిష్ట కార్యక్రమమును నిర్వహించాలని ఆలయ కమిటీ నిర్ణయించారు.అలాగే హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని హనుమాన్ మందిరం లో శ్రీ రామ రక్షా స్తోత్రం ను ప్రారంభించి బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన విజయవంతం కావాలని ప్రతి రోజు శ్రీ రాముడి స్తోత్రం పాటిస్తున్నారు.ఈ కార్యక్రమములో మోత్కూరు లింగా గౌడ్,మ్యాకా మోహన్ దాస్,వేముల ప్రకాశ్,పుష్పకర్,నారాయణ గౌడ్,ఆనంద్, విఠల్,భాను,దశరథ్,పంతులు రాహుల్ పాండే,హేమలత,శోభ,చంద్ర,సింధు భవాని,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా రంజకమైన పాలన కాంగ్రెస్ తోనే సాధ్యం :గంట అంజిబాబు

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు గంట అంజిబాబు బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం,కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ దెబ్బ, ప్రతిపక్షాలు అబ్బా అనిపిస్తాం.షర్మిల సైతం కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిందంటే రాష్ట్ర పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ప్రజల వద్దకే పాలన అంటే ఎలా ఉంటుందో కాంగ్రెస్ ప్రభుత్వం లో చూపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజలను దోచుకునే పార్టీ కాదు. రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో బాపట్ల పార్లమెంటు నుండి జెడి శీలం ను గెలిపించబోతున్నాం.కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడబోతున్నాం బుధవారం బాపట్ల పట్టణంలోని కాపు కళ్యాణ మండపం నందు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంట అంజి బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లాలోని ఆరు నియోజకవర్గాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అంజి బాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ప్రజారాంజకమైన పాలన అంటే అది కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని అంజిబాబు పేర్కొన్నారు. ఇప్పుడున్న ప్రస్తుత పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నారు. ఎక్కడ చూసినా దాడులు,మానభంగాలు తప్ప ప్రజలకు అవసరమైన పాలన ఎవరు చేయడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అనేది మొదటి నుండి ఉన్న పార్టీ అలాంటి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ఏ కార్యకర్తను కూడా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎప్పటికీ మర్చిపోదని ఆయన తెలియజేశారు. పార్టీ కోసం బాపట్ల జిల్లాలో ఉన్న ఆరు నియోజకవర్గాల కార్యకర్తలు నాయకులను అధిష్టానం ఎప్పుడూ గుర్తు పెట్టుకునే ఉంటుందని అంజిబాబు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ని ప్రజలు




మర్చిపోయారని మోడీ ప్రభుత్వం అందర్నీ నమ్మిస్తున్నప్పటికీ ప్రతి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తుందన్న విషయాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అంజిబాబు తెలియజేశారు. కచ్చితంగా రాబోయే రోజుల్లో కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే ధ్యేయంగా పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులంతా పనిచేయాలని ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచించారు. అదేవిధంగా బాపట్ల పార్లమెంటు నుండి జెడి శీలం ని రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో ఆయన్ని గెలిపించబోతున్నామని ప్రతిపక్షాలకు ధీటుగా ఆయన సమాధానం చెప్పారు. రాబోయే ఎన్నికలలో మన ఐక్యత చూసి మన ఐక్యత అనేది మిగతా పార్టీ లకు చెంపపెట్టు లా ఉండాలని గంట అంజిబాబు తెలియజేశారు. కార్యక్రమానికి ఆరు నియోజకవర్గాల నుండి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గంట అంజిబాబు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు

# టీడీపీ లోకి చేరినా చెరుకుపల్లి ఎస్సీ కాలనీ వారు.

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :టీడీపీ లోకి చేరినా చెరుకుపల్లి ఎస్సీ కాలనీ వారుచెందిన పెద్దపల్లి లీలా కృష్ణ, అనిత, రాజేష్, కుమారి, బడుగు సామ్యేల్, కుమారి, నాదెళ్ల యేసు బాబు, శైలజ, బడుగు సమర్పణ రావు, పెద్దపల్లి శివకృష్ణ, రాజారావు, భాగ్యలక్ష్మి, సుధారాణి, శివమణి, వంశి, మరియమ్మల నుంచి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రేపల్లె శాసనసభ్యులు లి అనగాని సత్యప్రసాద్లి వారి సమక్షంలో వైసిపి నుండి టిడిపి లోకి చేరినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, ఎంఆర్కే మూర్తి, పి.కుమార్ స్వామి, దివి రాంబాబు, వీరంకి వెంకట శివ, దివి శ్రీనివాసరావు, కందుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కార్యకర్తలకు మనవి

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం రేపు ఉదయం 9:00 గంటలకు బాపట్ల మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ సమక్షంలో "జయహో బిసి" కార్యక్రమం జరుగును.రేపు మధ్యాహ్నం 3:00గంటలకు కర్లపాలెం మండలం, పిట్టలవానిపాలెం మండల ఆధ్వర్యంలో "జయహో బిసి" కార్యక్రమం కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ సమక్షంలో కార్యక్రమం నిర్వహించబడును.కావున బాపట్ల మండలం, కర్లపాలెం మండలం, పిట్టలవానిపాలెం మండలం బీసీ నాయకులు, కార్యకర్తలు,




తప్పని సరిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము. ఇట్లు బాపట్ల తెలుగుదేశం పార్టీ, కార్యాలయం.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి

జనవరి 17 కూసుమంచి వాస్తవ తెలంగాణ :రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం పాలేరు నియోజకవర్గ కూసుమంచి క్యాంపు కార్యాలయంలో 12 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంగీలాల్ బజ్జూరి వెంకటరెడ్డి సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు





# కాంగ్రెస్ పార్టీ గూటికి నెల్లూరు వీరభద్రం

జనవరి 17 కూసుమంచి వాస్తవ తెలంగాణ : ఈరోజు గట్టుసింగారం గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లూరు వీరభద్రం గారు పాలేరు నియోజకవర్గం రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి జాయిన్ కావడం జరిగింది కావున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలు సహకరించినటువంటి పెద్దలకి అందరికీ గట్టు సింగారం కాంగ్రెస్ గ్రామ కమిటీ తరఫున అభినందనలు తెలుపుతున్నాము

# బస్టాండ్ డ్రైనేజ్ సమస్య పరిష్కరించాలని డిపో మేనేజర్ కి వినతిపత్రం

**-సిపిఎం**

ఆర్మూర్ జనవరి 17, వాస్తవ తెలంగాణ న్యూస్ :సిపిఎం పార్టీ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు కుతాడి ఎల్లయ్య మాట్లాడుతూ ఆర్మూర్ బస్టాండ్ దగ్గరలో ఉన్న శ్రీదేవి మెడికల్ బిల్డింగ్ లో ఉంటున్న కిరాయి వాళ్లు వాడిన మురికి వాటర్ లీకై బస్టాండ్ లోనికి వెళ్తున్న ఆర్మూర్ మున్సిపల్ అధికారులు చూస్తూ చూడనట్లు ఉంటున్నారని దీని కారణంగా బస్టాండ్లకు వస్తున్న బస్సులు మరియు ప్రజలకు ఇబ్బందికరంగా మారిందన్నారు మరియు ఈ మురికి వాటర్ రోడ్డు ఇరువైపులా పండ్లు అమ్ముకునే షెల్టర్ లకి రావడంతో పండ్ల వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు ఆ పండ్లపై ఈగలు దోమలు వాలిన పండ్లను ప్రజలు కొంటున్నారని బస్టాండ్ చుట్టుపక్కల ఉన్న హోటల్లో ప్రజలు టిఫిన్స్ చేసి అనారోగ్యాలకు గురవుతున్న అధికారులు మాత్రం నీమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు తక్షణమే శ్రీదేవి కాంప్లెక్స్ డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆర్మూర్ బస్టాండ్ చుట్టుపక్కల ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని లేనిపక్షంలో ఆర్టీసీ ఎదుట కార్మికులతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు




సిపిఎం గా నిర్వహిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తోగాటి భూమన్న సిద్దాల నాగరాజు చెరుకు నారాయణ,ఓంకార్, ఫిరోజ్ ఖాన్, జి కిషన్, గంగా నరసయ్య, వెంకటేష్, నరేందర్, నదీమ్ బాయ్, దీపేందర్ తదితరులు పాల్గొన్నారు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028